ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

జయశంకర్ భూపాలపల్లి

5

ములుగు

శుక్రవారం 24 మే 2024



ప్రాదేశిక ఎన్నికలపై అనిశ్చితి

హనుమకొండ, మే 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీలు), మండల పరిషత్తుల ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీలు) ఎన్నికలు గడువులోపు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు మాదిరిగానే జిల్లా, మండల పరిషత్తులకు కూడా ప్రత్యేక పాలనాధికారులను నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రాదేశిక నియోజవర్గాల పాలక వర్గాల గడువు జూలై 4వ తేదీతో ముగియనున్నది. వాస్తవానికి 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగియక ముందే.. రెండు నెలల ముందుగానే.. అంటే మే 15న ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో అప్పుడు ఎన్నికైన కొత్త పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టడానికి రెండు నెలలు వేచి ఉండాల్సి వచ్చింది. కానీ ఈ సారి గడువు సమీపిస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికల సమరంపై కసరత్తు ప్రారంభం కాలేదు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపుతో లోకసభ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. ఆ తర్వాత వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించే దిశగా ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. మూడు విడతలుగా జరిగే ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడానికి కనీసం రెండు నెలలైనా పడుతుంది. అప్పటికీ ప్రాదేశిక పాలకవర్గాల గడువు ముగుస్తుంది. ఆతర్వాతగానీ ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేపట్టే అవకాశాలు లేవు. అయితే పంచాయతీ ఎన్నికల కన్నా ప్రాదేశిక ఎన్నికల విషయంలో కొంత అనిశ్చితి నెలకొని ఉన్నది. స్పష్టత రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత ముందస్తు కసరత్తు చేయాల్సి ఉన్నది.

పునర్విభజనతో..

2019లో ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగి జడ్పీలు కొలువు దీరిన తర్వాత తదనంతర కాలంలో కొన్ని జిల్లాలు, మండలాల పునర్విభజన జరిగింది. దీనితో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల మార్పు జరిగింది. ఒక జిల్లాలో ఉన్న ప్రాదేశిక నియోజకవర్గాలు మరో జిల్లా పరిధిలోకి వెళ్లాయి. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మారడం ఇందుకు ఉదాహరణ. అయితే అప్పటికే జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తులు కొలువు తీరడం వల్ల అవి ఇప్పటి వరకు పాత జిల్లాల పరిధిలోనే కొనసాగుతూ వస్తున్నాయి. ఇప్పుడు ప్రాదేశిక ఎన్నికలు కొత్తగా చేరిన జడ్పీటీసీలు, ఎంపీటీలను కలుపుకొని ఎన్నికలు నిర్వహిస్తారు.

మొదలుకాని కసరత్తు

జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వేషన్లు, ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ బూత్‌ల ఎంపిక, అధికారులకు శిక్షణ వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పటి వరకు ఈ ప్రక్రియలేవి ప్రారంభం కాలేదు. ఒక వేళ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినా పనులన్నీ చక్కబెట్టాలంటే కనీసం మూడు నెలలైనా పట్టే అవకాశం ఉన్నట్టు పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అంటే గడువులోపు ఎన్నికలు జరగడం అసాధ్యంగా కనిపిస్తోంది.

ఇప్పటికప్పుడు అసాధ్యం

ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో వీలు పడకపోవచ్చు. 2019లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 71 జడ్పీటీసీలు, 1,030 మండల ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ) ఉన్నాయి. వాటికి ఎన్నికలు నిర్వహించిన సమయంలో కొత్తగా అమల్లోకి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ చట్టం ప్రకారం అప్పటి రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దృష్ట్యా ఈసారి కూడా అవే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుంది. కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో రాజకీయ ప్రాబల్యాలను దృష్టిలో పెట్టుకొని కొత్త మండలాల ఏర్పాటు జరిగింది. ఎన్నికల అనంతర కాలంలో కూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని కొత్త మండలాలు కూడా ఏర్పడ్డాయి. జిల్లాల పునర్విభజన జరిగింది. ఈ క్రమంలో ములుగు జిల్లా కొత్తగా ఏర్పాటైంది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లా స్థానే హనుమకొండ, వరంగల్ జిల్లాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మండలాల బదిలీ జరిగింది. ఇలా జరిగినా.. ఈ మండలాలు పాత జడ్పీ పాలక వర్గ పరిధిలోనే ఇప్పటి వరకు కొనసాగుతూ వచ్చాయి. బీసీ ఓటర్ల సంఖ్య పెరగడంతో రిజర్వేషన్లలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నట్టు పంచాయతీరాజ్ శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే కొత్త ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల వివరాలను అడగడంతో వివరాలను పంపించారు. జులై 5తో జిల్లా పరిషత్తు, మండల పరిషత్తుల పాలకవర్గాల గడువు ముగియనుండడంతో తదుపరి ప్రభుత్వ ఆదేశాల కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు. ఆ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

- జూలై 4వతేదీతో ముగియనున్న గడువు
- ఇంకా మొదలుకాని ఎన్నికల కసరత్తు
- ప్రత్యేకాధికారులను నియమించే అవకాశం
- మండలాల పునర్విభజన, రిజర్వేషన్లపై అస్పష్టత
- గతంలో రెండు నెలలు ముందుగానే ఎన్నికలు
- ఈసారి సకాలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ పోరు జరిగేనా?

జడ్పీటీసీలు, ఎంపీటీసీలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 71 జడ్పీటీసీ, 1030 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. హనుమకొండ జిల్లాలో ప్రస్తుతం 7 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అవి హసన్‌పర్తి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు, ధర్మసాగర్, ఐనవోలు. జిల్లాల పునర్విభజన ఫలితంగా ఐదు మండలాలు ఆత్మకూరు, శాయంపేట, దామెర, పరకాల, నడికూడ హనుమకొండ జిల్లా పరిధిలోకి వచ్చాయి. దీనితో హనుమకొండ జిల్లాలో జడ్పీటీసీ స్థానాల సంఖ్య 12కు పెరగనున్నది. జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 86 ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా పరిధిలో ప్రస్తుతం 16 జడ్పీటీసీలు ఉన్నాయి. ఏడాది కిందట మండలాల పునర్విభజనతో రెండు మండలాలు సీరోలు, ఇనుగుర్తి వచ్చి చేరాయి. దీంతో ఈ జిల్లాలో మొత్తం జడ్పీటీసీల సంఖ్య 18కి చేరనున్నది. ఎంపీటీసీ స్థానాలు 198 ఉన్నాయి. జనగామ జిల్లాలో 12 జడ్పీటీసీలు, 141 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం 11 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. కొంత కాలం కిందట పునర్విభజనతో గోరికొత్తపల్లి వచ్చి చేరింది. దీంతో ఈ జిల్లాలో జడ్పీటీసీల సంఖ్య 12కు చేరనున్నది. ఎంపీటీసీ స్థానాలు 106 ఉన్నాయి. ములుగు జిల్లాలో 9 జడ్పీటీసీలు ఉన్నాయి. ఎంపీటీసీలు 87. వరంగల్ జిల్లాలో 16 జడ్పీటీసీలు, 412 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

హేమాచల క్షేత్ర అభివృద్ధికి కృషి

మంత్రి ధనసరి సీతక్క



హేమాచల క్షేత్రంలో మొక్కులు చెల్లించుకొంటున్న మంత్రి సీతక్క

మంగపేట, మే 23: రెండో యాదాద్రిగా పేరుగాంచిన హేమాచల క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని హేమాచల కొండలపై వెలిసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవానికి మంత్రి గురువారం హాజరయ్యారు. తిరుకల్యాణ వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. హేమాచల క్షేత్రం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు. స్వామివారి కరుణ, కటాక్షాలు ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. వరుస ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉండటం వల్ల ఈసారి బ్రహ్మోత్సవాలకు నిధులు ఇవ్వలేకపోయామన్నారు. వచ్చే ఏడాది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సీతక్క వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను ప్రారంభించిన డీఐజీ



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న డీఐజీ సిద్దీఖి

గోవిందరావుపేట, మే 23: మండలంలోని చల్వాయి గ్రామంలో గల తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదో బెటాలియన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను డీఐజీ ఎం.ఎస్.సిద్దిఖి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే వెల్ఫేర్ క్యాంటీన్‌ను ప్రారంభించిందని, దీని ద్వారా సిబ్బందికి మార్కెట్ ధరల కంటే 30శాతం ధరలతో తక్కువగా లభిస్తాయని అన్నారు. సిబ్బంది ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డీఎస్పీ రెడ్డి, అడిషనల్ కమాండెంట్ ఎన్.పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్‌కుమార్, వేణుగోపాలరెడ్డి, ఆర్ఐలు శంకర్, కార్తీక్, సల్మాన్‌రాజు, అన్నయ్య, శ్రీనివాసాచారి, శ్రీనివాస్, ఆర్ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు షాకివ్వాలి

7లో

రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత పట్టభద్రులదే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



జనగామ సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు



నిందితుడి అరెస్టు చేసి చూపుతున్న ఎస్సై సుధాకర్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), మే 23: గంజాయి కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ గురువారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లిలోని 5ఇంక్లైన్ కమాన్ వద్ద ఎస్సై సుధాకర్, సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. అతడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 1 కేజీ 100 గ్రాముల ఎండు గంజాయి లభించింది. హనుమకొండ జిల్లా నడికుడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు అలియాస్ రాజు నుంచి గంజాయిని కొనుగోలు చేసినట్లు చెప్పాడు. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ చేశామని సీఐ తెలిపారు.

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?

- అధికారంలోకి వచ్చాక విస్మరించిన కాంగ్రెస్
- రెండు లక్షల ఉద్యోగాలు ఎటుపోయాయి?
- బీఆర్ఎస్ విడుదల చేసిన నోటిఫికేన్లు రేవంత్ ఖాతాలోకి
- జర్నలిజం ముసుగులో మల్లన్న బ్లాక్‌మెయిల్
- విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), మే 23: అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆ విషయాన్ని విస్మరించిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను ఆ పార్టీ నేతలు అధికారంలోకి వచ్చాక మరచిపోయారని దుయ్యబట్టారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అన్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో విడుదలైన నోటిఫికేషన్లను రేవంత్ సర్కార్ తన ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. తాము నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేయడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు.

ఎమ్మెల్సీ ఎన్నిక ప్రతిష్ఠాత్మకం

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక బీఆర్ఎస్‌కు ఎంతో ప్రతిష్ఠాత్మకమని హరీశ్‌రావు అన్నారు. మొదటి నుంచి ఈ సీటు బీఆర్ఎస్ కైవసం చేసుకుంటూ వస్తోందని అన్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలరని, జర్నలిజం ముసుగులో విలువలను ఖూనీ చేస్తున్నాడని మండిపడ్డారు. చాయ్ కోసం పది రూపాయలు అడుక్కోవడం మొదలు పెట్టి కోట్ల రూపాయాలకు పడగెత్తాడని ఆరోపించారు. అలాంటి బ్లాక్ మెయిలర్ కావాలో, విద్యావంతుడైన ఏనుగుల రాకేష్‌రెడ్డి కావాలో పట్టు భద్రులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించిన మాదిరిగానే రాకేష్‌రెడ్డిని చేరదీసి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వాసుదేవరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సమ్మారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి, మునిసిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ కళ్లెపు శోభ తదితరులు పాల్గొన్నారు.

వడ్లు కొంటామని సీఎం గొప్పలు

కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన వడ్లను మూడు రోజుల్లోనే కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని, వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉందని హరీశ్‌రావు విమర్శించారు. భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం లేదని రైతు మల్లికాంబ హరీశ్‌రావు ఎదుట కంటతడి పెట్టింది. దీంతో అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. 'మూడు రోజుల్లో ధాన్యాన్ని కొంటున్నామని సీఎం చెబుతున్నాడు.. మీరెందుకు కొనుగోలు చేయడం లేదు' అని ప్రశ్నించారు. రెండు మూడు వర్షాలకు వడ్లు తడిసి మొలకలెత్తుతున్నాయని, ఇంకెప్పుడు కొనుగోలు చేస్తారని నిలదీశారు. గొప్పలు చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసేదేమీ లేదని విమర్శించారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు వ్యత్యాసాన్ని రైతులు ఇకనైనా గమనించాలని కోరారు.



భూపాలపల్లి మండలం కమలాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

నేటి పాలిసెట్‌కు సర్వం సిద్ధం

భూపాలపల్లిటౌన్, మే 23: ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం శుక్రవారం పాలిసెట్‌ను నిర్వహించనున్నారు. ఇందుకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కోఆర్డినేటర్ శ్యాంప్రసాద్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంఘమిత్ర డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష జరుగుందని చెప్పారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 963 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

- ములుగు కలెక్టరేట్ : పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ కొప్పుల మల్లేశం తెలిపారు. ఈమేరకు ఆయన జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలోని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బండారుపల్లి టీఎస్ మోడల్‌స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈరెండు కేంద్రాల్లో 675మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు తమ వెంట హెచ్‌బీ పెన్సిల్, పెన్ను, రబ్బర్, షార్ప్‌నర్ తెచ్చుకోవాలన్నారు.

ఘనంగా బుద్ధ జయంతి

భూపాలపల్లిటౌన్, మే 23: బౌద్ధ జయంతి వేడుకలను భూపాలపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కోల శ్యామ్, నాయకులు మేకల శ్రీనివాస్, ముద్దమల్ల భార్గవ్, గమాస భూమయ్య, అనిల్, సమ్మయ్య, రవికుమార్, రాజేందర్, సంపత్, రాజ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- కాటారం: మండలకేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుద్ధ జయంతి వేడుకలు నిర్వహించారు. బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, బాపు, పోచయ్య, ఉమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బొగతకు జలధారలు



వాజేడు, మే 23: తెలంగాణ నయాగరా బొగత జలపాతానికి కొత్త కళ వస్తోంది. స్వల్ప జలధారలతో ఆకట్టుకుంటోంది. ఇటీవల సరిహద్దు అడవుల్లో కురిసిన వర్షాలకు వరద నీరు చేరింది. గుట్టల నుంచి వస్తున్న ప్రవాహంతో జలధారలు మే నెలలోనే జాలువారుతున్నాయి. గత ఏడాది నవంబరులోనే వెలవెలబోయిన బొగతలో ప్రస్తుతం జలకళ సంతరించుకుంటోంది. గురువారం కొంత మంది పర్యాటకులు జలపాతాన్ని సందర్శించారు.

అకాల వర్షం.. అన్నదాతలకు నష్టం

కాటారం, మే 23: మండలంలో బుధవారం అర్ధరాత్రి ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీంతో రైతులు నష్టపోయారు. పలు గ్రామాల్లోని పొలాల్లో



వల్లెకుంటలో నీటిలో నుంచి వడ్లను కుప్ప చేస్తున్న రైతు

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

వరి నేలవాలింది. రేగులగూడెం, దేవరాంపల్లి, ధన్వాడ, శంకరంపల్లి తదితర గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన వడ్లు, కాంటాలు చేసిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిసిపోయాయి. బస్తాలపై టార్పాలీన్లు కప్పినా ఈదుగాలులకు అవి ఎగిరిపోయి వడ్లు తడిసిపోయాయి. గాలిదుమారంతో చెట్ల కొమ్మలు విరిగిపడటం, విద్యుత్ తీగలు తెగిపడటంతో పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

అన్నదాతలకు అవస్థలు

మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, కొయ్యూర్, వల్లెంకుంట, కొండంపేట తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది. వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో చుట్టూ నీరు చేరడంతో రైతులు నీటిని బయటకు పంపించారు. ధాన్యంపై వేసిన టార్పాలీన్లు కూడా కొట్టుకుపోయాయి. వారం రోజుల్లోనే మూడుసార్లు అకాల వర్షం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి రోజులు గడుస్తున్నా కాంటాలు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బార్దాన్ లేక, లారీలు రాక కాంటాలు సక్రమంగా నడవడం లేదని అంటున్నారు. అన్ని కుదిరినా సమయానికి వడ్లు వర్షాలు మ్యాచర్ రావడం లేదని తెలిపారు. ఇప్పటికే ధాన్యానికి మొలకలు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



దేవరాంపల్లిలో కుప్పల కిందకు వాననీరు చేరడంతో తడిసిన ధాన్యం

రేపే బ్రహ్మాండమైన విడుదల
చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.05pm
ఏస్‌2 నోమ - మల్లాపూర్ 7.10pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 5.05pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 2.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల


సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల


SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
GLOBAL CINEMAS LLP



స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన సీపీ

వరంగల్ సిటీ, మే 23: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఏనుమాముల మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను అకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల భద్రతను, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పని తరును పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ శుభం నాగ్, ఏనుమాముల సీఐ పులి రమేష్ ఉన్నారు.

నిలిచిన ప్రగతి

ఎన్నికల కోడ్‌తో పేరుకుపోయిన ప్రజా సమస్యలు

పెండింగ్‌లో ధరణి దరఖాస్తులు

జూన్ 6 తర్వాతే ప్రజావాణి

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

హనుమకొండ కలెక్టరేట్, మే 23: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వలన జిల్లాలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. వరంగల్ లోక్‌సభ ఎన్నికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తోపాటు ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల విధుల్లో నిమగ్నం కావడంతో ప్రజల సమస్యలు పేరుకుపోయాయి. లోక్‌సభ ఎన్నికలకు మార్చి 16వ తేదీన ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అప్పటి నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. జిల్లాకు అభివృద్ధి పనుల నిధులు జూన్ 6 తర్వాతే విడుదల అవుతాయి.

పెండింగ్‌లో దరణి దరఖాస్తులు

ధరణి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం ఎన్నికల ముందు స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అయితే కోడ్ కారణంగా ప్రత్యేక దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లకు తాత్కాలికంగా విశ్రాంతి ఇచ్చి సిబ్బందిని లోక్‌సభ ఎన్నికల విధులకు వాడుకున్నారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం ధరణిలోని పలు నిబంధలను సవరిస్తున్నారు. గ్రీవెన్స్ ఆన్‌ల్యాండ్ మ్యాటర్స్(జీఎల్ఎం) ద్వారా వచ్చిన దరఖాస్తులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రజావాణి జూన్ 6 తర్వాతే..

కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న జూన్ 6వ తేదీ వరకు నిలిపివేశారు. ఈ ప్రజావాణిలో వివిధ సమస్యలను ప్రజలు నేరుగా కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టరేట్‌లకు విన్నవించేవారు. ఈ కార్యక్రమానికి వస్తే మా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఎంతో ఆశతో వచ్చేవారు. సమస్యలపై కొందరు ప్రజలు కలెక్టరేట్‌కు రోజు వస్తున్నప్పటికీ కలెక్టర్ కలవకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మూడు నెలల నుంచి ప్రజావాణి కార్యక్రమం రద్దు కావడంతో వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రజలు కలెక్టర్‌ను కలవడానికి సోమవారం కాకుండా వేరే రోజు వచ్చినప్పటికీ కలెక్టర్ కలవకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించే మంచి అవకాశం కల్పించినప్పటికీ లోక్‌సభ ఎన్నికల కోడ్ వల్ల సమస్యలు పరిష్కారం కాలేకపోతున్నాయని కొందరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తనిఖీ నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి బృందం సభ్యులు

నకిలీ కంటి ఆస్పత్రిలో తనిఖీలు

వరంగల్ మెడికల్, మే 23: తెలంగాణ వైద్య మండలి ఛైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్ ఆదేశాల మేరకు వరంగల్ పట్టణంలోని జేపీఎన్‌రోడ్‌లోని డెక్కన్ ఆప్టికల్స్‌లో డాక్టర్ నరేశ్‌కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి బృందం గురువారం తనిఖీ లు నిర్వహించింది. ఆప్టోమెట్రిలో డిప్లొ మా చేసిన ఎం.జనార్దన్.. అందులో డాక్టర్లుగా వ్యవహరిస్తూ కంటి చూపు సంబంధించిన పరీక్షలు చేయడంతోపాటు డాక్టర్‌గా ప్రిస్క్రిప్షన్‌పై మందులు, కంటి చుక్కల మందులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీ నివేదికను హైదరాబాద్‌లోని రాష్ట్ర వైద్య మండలికి పంపనున్నారు. డిప్లొమా ఆప్టోమెట్రీ చేసినవారు డాక్టర్ కాదని, మందులు రాయకూడదని తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ నరేశ్‌కుమార్ సూచించారు. తనిఖీ బృందంలో వరంగల్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ మియా, వరంగల్ హెచ్ఆర్‌డీఏ కోశాధికారి డాక్టర్ శివ్వా సృజన్, అనంతుల అన్వేష్ ఉన్నారు.

రోలర్‌లో పడి కార్మికుడి మృతి



మృతిచెందిన మంజునాథ్‌యాదవ్

గీసుగొండ, మే 23: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని గణేషా ఎకోటెక్ కంపెనీలో పీఎస్‌ఎఫ్ రోలర్‌లో పడి మంజునాథ్‌యాదవ్(23) అనే కార్మికుడు మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ పట్టణం రసూల్‌పూర్‌కు చెందిన మంజునాథ్ యేడాదిగా గణేష్ ఎకోటెక్‌కంపెనీలో పీఎస్‌ఎఫ్ రోలర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా ప్లాస్టిక్ దారాలు రోల్ అవుతున్నప్పుడు ఎక్కడైనా చిక్కులుపడి చుట్టుకుంటే వాటిని సరిచేస్తుంటాడు. బుధవారం అర్ధరాత్రి రోలర్‌లను ఆపరేట్ చేస్తూ చిక్కుపడిన దారాలను కట్ చేస్తుండగా చేయి రోలర్‌లోకి లాక్కోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మంజునాథ్‌ను 108లో ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ విషయాన్ని యాజమాన్యాన్ని వివరణ కోరగా మృతి చెందినది వాస్తవమేనని, మృతుడి కుటుంబీకులకు సమాచారాన్ని అందించినట్లు పేర్కొంది. యూపీ నుంచి వారు రావటానికి ఫ్లైట్ టికెట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. మృతదేహాన్ని ఎంజీఎంలో భద్రపరిచారు. కాగా, బుధవారం ఉదయం కార్మికులను తీసుకువచ్చే మినీబస్ ఢీకొని గణేషా కంపెనీలో పనిచేసే కార్మికుడు ఏనుగల్ గ్రామానికి చెందిన జిలానిపాషకు గాయాలయ్యాయని తెలిపారు. అతడిని కూడా చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలించారు. అయితే కంపెనీలో పనిచేసే వారందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.

పేకాట శిబిరంపై దాడి

వరంగల్ క్రైం, మే 23: దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూరు ప్రాంతంలో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేశారు. గురువారం నిర్వహించిన దాడిలో రూ.50వేలనగదు, ఐదు మోటార్ సైకిళ్లు, ఏడు స్మార్ట్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐలు రవికుమార్, దయాకర్‌లు ధ్రువీకరించారు.

విజయవంతమైన 4వ వారం


ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజిఆర్ సినీప్లెక్స్ - నార్సింగ్ 10.40pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు షాకివ్వాలి

పట్టభద్రులపై రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

జనగామ, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా షాకివ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఖమ్మం పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో జనగామలో ఆయన కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు బీఆర్ఎస్, ఆరు నెలలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీ అమలుపై కూడా కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఆగస్టుకు వాయిదా వేశారని రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రుణమాఫీ చేయకపోవడంవల్ల బ్యాంకులు కొత్తగా రుణాలను ఇవ్వడం లేదన్నారు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, వాటి డీఎన్ఏ కూడా ఒక్కటేనని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని ప్రజలు భావించారని, అయినా ఏ మార్పు రాలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా అయిందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పీడ విరగడ కావాలని కాంగ్రెస్‌కు ఓటేస్తే.. ఆపార్టీ కూడా బీఆర్ఎస్ బాటలోనే పోతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీతో హామీలు ఇప్పించి ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులను రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. దేవుళ్ల పేరు మీద ఒట్లు వేస్తూ ప్రజలను ముంచుతున్నారని మండిపడ్డారు. వడ్లకు బోనస్ ఇస్తానని చెప్పి కేవలం సన్న వడ్లకే అని మాట మార్చడం ఏంటని ప్రశ్నించారు. సన్న, దొడ్డు తేడా లేకుండా అన్ని రకాల వడ్లను కొనడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ బోనస్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నొప్పి ఏంటని నిలదీశారు. బోనస్ నుంచి తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్నరకాన్ని ప్రోత్సహించాలనుకుంటే అవసరమైతే క్వింటాకు రూ. 1000 బోనస్ ఇవ్వాలని, కానీ ఇచ్చిన మాట ప్రకారం దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు కరవు భత్యాన్ని ఎప్పటికప్పుడు చెల్లిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డీఏలను చెల్లించలేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఉద్యోగుల డీఏ, పీఆర్సీ పెండింగ్, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌పై కాంగ్రెస్ సర్కారుకు పట్టింపు లేకుండా పోయిందని అన్నారు. గత ప్రభుత్వ పథకాలను అమలు చేస్తారా, తొలగిస్తారా అన్న దానిపై స్పష్టత లేదని అన్నారు. ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుంటారన్న దానిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక అవగాహన అంటూ లేదని, ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, ఉడుగుల రమేశ్, సౌడ రమేశ్, మహంకాళి హరిశ్చంద్రగుప్త, శివరాజ్‌యాదవ్, కొంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం అడ్డగోలు హామీలిచ్చి ఆగం చేస్తున్నాడు..

ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్



మీడియాతో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

హనుమకొండ టౌన్, మే 23: శాసన సభ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు లక్షల కోట్లు ఖర్చు అయ్యే హామీలిచ్చి సీఎం అయ్యాక అమలుపరచకుండా ప్రజలను రేవంత్‌రెడ్డి ఆగం చేస్తున్నాడని బీజేపీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురువారం హనుమకొండ హంటర్‌రోడ్డులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీ ఒకటైతే.. 10 యేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దిగజార్చిన పార్టీ మరొకటని దుయ్యబట్టారు. నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడే బీజేపీ పార్టీని పట్టభద్రుల ఎన్నికల్లో ఆదరించాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్ అధికారంలో రాగానే డిసెంబర్ 9న ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని ఘంటాపథంగా చెప్పిన రేవంత్‌రెడ్డి.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏ విధంగా మాట మార్చాడో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రశ్నించే గొంతుకను ఆదరించండని కాంగ్రెస్ అభ్యర్థి చెబుతున్న మాటలు ఎలా నమ్మాలని ప్రశ్నించారు. అధికార పార్టీ అభ్యర్థి అయి ఉండి ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నిస్తాడని అన్నారు. మా తప్పులను బయటకు తీయకండి.. మీ తప్పులను ఎత్తిచూపం.. అని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాక ఆ పార్టీల అభ్యర్థులను శాసన మండలికి పంపిస్తే సమస్యలపై ఎలా ప్రశ్నిస్తారనేది మేధావులు ఆలోచన చేయాలన్నారు. శాసనసభలో 8మంది బీజేపీ ఎమ్మెల్యేలు అధికార పార్టీని సమస్యలపై ఎలా నిలదీస్తున్నారో.. అదే రీతిలో శాసనమండలిలో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ప్రశ్నిస్తారన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, పట్టభద్రులను ఓటు అడిగే నైతిక హక్కు ఆ పార్టీలకు లేదని విమర్శించారు. 10 యేళ్లలో బీఆర్ఎస్ భూములు, మద్యం అమ్ముకొని ఖజానా నింపుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పని చేస్తోందని ఎద్దేవా చేశారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ రూ.14,000కోట్లు అప్పు చేసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంటే.. కాంగ్రెస్ హయాంలో ప్రతీ మంత్రి దోచుకొని దాచుకుంటున్నారన్నారు. దోచుకున్న దాంట్లో కొంత ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రెండు ఉపఎన్నికలు వచ్చాయని, కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ మటుమాయమవుతుందని, కాంగ్రెస్ ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం అవే ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. పెద్దల సభలో బ్లాక్ మెయిలర్‌కు అవకాశం ఇవ్వొద్దని, నీతి, నిజాయితీతో 40 యేళ్లగా నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న ప్రేమేందర్‌రెడ్డిని మేధావులు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మురళీధర్, సరోత్తమ్ రెడ్డి, కొండి జితేందర్‌రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం అభివృద్ధిపై రోజూ సమీక్ష

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ఎంజీఎం ఆస్పత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ మెడికల్, మే 23: పేదల ఆస్పత్రి ఎంజీఎం అభివృద్ధిపై లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రతీ రోజు ఒక గంట కేటాయిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. 'పెద్ద ఆస్పత్రికి నిర్లక్ష్యపు జబ్బు' అనే కథనం గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి స్పందించారు. గురువారం ఉదయం ఎంజీఎంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఎంజీఎం పనితీరు మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఎంజీఎంలో పరికరాల మరమ్మతు కోసం ఆయా సంస్థ ప్రతినిధులు స్పందించకపోతే పోలీసు కేసు నమోదు చేయాలని సూచించారు. ఎంజీఎం ఆస్పత్రిపై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు గంటలు కరెంట్ పోతేనే గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు.. కేసీఆర్ వరంగల్‌లో మకాం వేసి ఇచ్చిన హామీలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఆ హామీలు నెరవేర్చనందుకే వారిని ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఎంజీఎం ఆస్పత్రి ఉద్యోగులు కూడా స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వహిస్తూ నిర్లక్ష్యాన్ని పక్కనపెట్టాలని నాయిని విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ఎమ్మెల్యే నాయిని ఓపీ బ్లాక్ పరిశీలించి అక్కడ నుంచి రక్తనిధి కేంద్రానికి చేరుకున్నారు. రక్తనిధి కేంద్రంలో మూలనపడ్డ ప్లేట్‌లెట్ సపరేట్ మిషన్ ఎందుకు బాగు చేయడం లేదని ప్రశ్నించారు. మార్చురీలో దుర్గంధం రావడంపై ప్రశ్నించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో కూడా అసౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. కొన్ని ల్యాబ్ పరీక్షలను బయటికి పంపిస్తున్న దృశ్యాన్ని స్వయంగా గమనించారు. రేడియాలజీ విభాగంలో రెండు ఎక్స్‌రే మిషన్లు పనిచేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, ఆర్ఎంఒలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో విద్యుత్ అధికారుల పరిశీలన

ఎంజీఎం ఘటనతో చలనం



ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా గురించి తెలుసుకుంటున్న ఎస్ఈ వెంకటరమణ

హనుమకొండ టౌన్, మే23: ఎంజీఎం ఆస్పత్రిలో మంగళవారం నిలిచిపోయిన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఎన్పీడీసీఎల్ అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉన్న ప్రసూతి ఆస్పత్రులు, పీహెచ్‌సీ కేంద్రాలు, వివిధ ప్రత్యేక విభాగాలను ఏఈ స్థాయి నుంచి ఎస్ఈ స్థాయి అధికారుల వరకు కేటగిరీలుగా విడిపోయి సందర్శించారు. ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులతో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్, జనరేటర్లను పరిశీలించి వాటి మెయింటెనెన్స్ కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ముందుస్తుగానే తమ దృష్టికి తీసుకరావాలని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి అందిన 'ఎంజీఎం' నివేదిక

వరంగల్ మెడికల్, మే 23: ఈనెల 21న వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో ఏర్పడిన విద్యుత్తు అంతరాయంపై ప్రభుత్వం ఆదేశించిన విధంగా నివేదికను అందించినట్లు ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. కరెంటు అంతరాయంపై ఎన్పీడీసీఎల్ బృందం లైన్‌లను తనిఖీ చేసిందన్నారు. బ్రేకర్లో లోపం ఉందని, ప్రధాన సబ్‌స్టేషన్‌కు హెచ్‌టీ లైన్ జంపర్లు లూజ్ కాంటాక్ట్‌లు ఉన్నాయని ఆయన తెలిపారు. ఔట్ పేషెంట్ బ్లాక్‌లకు సరఫరా చేసే ఇతర సబ్ స్టేషన్ లైన్లలో ఎటువంటి లోపం లేదని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఔట్ పేషెంట్‌లకు సరఫరా చేసే సబ్‌స్టేషన్ లైన్లకు సరఫరాను పునరుద్ధరించి ఆపై హెచ్‌టీ లైన్ జంపర్లను రిపేర్ చేసి విద్యుత్ సరఫరా అందించారని నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రిలోని జనరేటర్లపై అత్యవసర ప్రాంతాలైన ఎమర్జెన్సీ, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, ఎంసీహెచ్ వార్డులకు విద్యుత్ సరఫరాను అందించామని తెలిపారు. రోగుల సంరక్షణకు ఎలాంటి అసౌకర్యాల కలగలేదని రామ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మృతుడు భూపాలపల్లి జిల్లా వాసి




ఆత్మహత్య చేసుకున్న బర్ల హరీష్ (20)

రఘునాథపల్లి, మే 23: చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన గురువారం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన బర్ల హరీష్ (20) అనే యువకుడు తన తండ్రి బర్ల సదయ్యతో వరి ధాన్యం పట్టించే విషయంలో గొడవ పడి బుధవారం తన మోటారు సైకిల్‌పై ఇంటి నుంచి వెళ్లాడు. మోటారు సైకిల్‌పై ఇంటి నుంచి బయలుదేరిన హరీష్ తండ్రితో జరిగిన గొడవతో మనస్తాపానికి గురై మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులోని దొంతుల సమ్మయ్య వ్యవసాయ భూమి వద్ద ఉన్న చింత చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన గ్రామస్థులు గురువారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్, ఇతర ఆధారాలతో భూపాలపల్లి జిల్లా వాసిగా గుర్తించి మృతుడి బంధువులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలంలో ఉన్న మోటారు సైకిల్‌లో ఒక బీరు బాటిల్‌తో పాటు రెండు రకాల పురుగుల మందు డబ్బాలు ఉన్నాయి. మృతుడి బంధువుల ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి బలవన్మరణం

జనగామ కల్చరల్, మే 23: రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కాజీపేటకు చెందిన రౌతు దయాకర్ (47) కాజీపేట లోకోషెడ్‌లో డీజిల్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. తాగుడుకు బానిసై, మానసిక వేదనతో గురువారం జనగామ రైల్వేస్టేషన్‌లో ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు వెళ్లే గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల నుంచి దరఖాస్తు తీసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. జనగామ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఆర్.రమణారెడ్డి, కానిస్టేబుల్ సీహెచ్.నరేష కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'ఐటీ'లో ఇష్టారాజ్యం



ఔట్‌సోర్సింగ్ గుప్పిట్లో బల్దియా సాంకేతిక విభాగం

ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే కార్పొరేషన్ డాటా

కార్పొరేషన్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

వరంగల్ కార్పొరేషన్, మే 23: వరంగల్ నగర పాలక సంస్థ సాంకేతిక విభాగాన్ని బల్దియా ఉన్నతాధికారులు గాలికి వదిలేసినట్టు తెలుస్తోంది. ఐటీ విభాగంతో పాటు దానికి అనుబంధంగా పనిచేస్తున్న ఈ- సేవా కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వరంగల్ నగర పాలక సంస్థకు సంబంధించిన పన్నులు, పథకాలు, నిర్మాణాలు, సిబ్బంది పూర్తి వివరాలు, లెక్కలు, బిల్లులు, రాబడి, పోబడి అంతా ఐటీ విభాగంలో నిక్షిప్తమై ఉంటుంది. అయితే చాలా కాలంగా కార్పొరేషన్ ఐటీ విభాగానికి ప్రభుత్వ అధికారి పర్యవేక్షణ బాధ్యత లేకుండాపోయింది. బల్దియా శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, మలేరియా, హార్టికల్చర్, వెటర్నరీ విభాగాలను అధికారులు సమర్థవంతంగా నడిపిస్తున్నారు. కానీ బల్దియా ఐటీ విభాగాన్ని మాత్రం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో నడిపిస్తుండడం విస్మయానికి గురి చేస్తోంది. అధికారుల పర్యవేక్షణ కరువవడంతో అక్కడి సిబ్బంది ఆడిందే ఆట.. పాడిందే పాటగా నడుస్తోంది. ఉదయం వచ్చి బయోమెట్రిక్ హాజరు వేసుకున్న తర్వాత కంటికి కనిపించకుండా పోతారనే ప్రచారం ఉంది.

ఇష్టారాజ్యం

నగర పాలక సంస్థ ఐటీ విభాగంలో 14 యేళ్లుగా ప్రైవేటు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజ్యమేలుతున్నారు. ఈ శాఖలోకి మరే ప్రభుత్వ అధికారి చొరబడకుండా గత కమిషనర్, మేయర్లను తప్పుతోవ పట్టించి ఐటీ శాఖను గుప్పిట్లో పెట్టుకున్నట్టు ఆరోపణలున్నాయి. ఇక్కడ సిబ్బందిని తొలగించాలన్నా, నియమించుకోవాలన్నా ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేతుల్లో ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా కార్పొరేషన్ పరిధిలో కంప్యూటర్‌లకు సంబంధించిన పరికరాలు కొనుగోలు చేయాలన్నా.. ఆయన కనుసన్నల్లోనే ఉంటుందని సమాచారం. ఈ క్రమంలో నాసిరకం సామగ్రి కొనుగోలు చేసి నకిలీ బిల్లులు సృష్టిస్తున్నట్లు కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ శాఖపై ఔట్ సోర్సింగ్ వ్యక్తి పెత్తనం సాగుతుండడంతో అలాగే బల్దియాలో డాటా సైబర్ నేరస్తుల చేతికి వెళ్లడంతో పాటు అక్రమాలు జరిగే ప్రమాదం ఉంది. ఇంకా కార్పొరేషన్‌కు సంబంధించిన పూర్తి డాటాను ఓ వ్యక్తి బయటి వ్యక్తులకు, సైబర్ నేరగాళ్లకు చేరవేస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇక్కడ జరుగుతున్న అక్రమాలను తెలుసుకున్న హైదరాబాద్ ఐటీ అధికారులు.. వరంగల్ బల్దియా డాటా, పాస్‌వర్డ్‌ను వారి వద్ద భద్రపరిచినట్లు సమాచారం.

కమిషనర్ దృష్టి సారించాలి..

నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఐటీ విభాగాన్ని పర్యవేక్షించేందుకు, అక్కడ పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నడిపించేందుకు ఓ ప్రభుత్వ ఉన్నతాధికారిని నియమించాల్సిన అవసరం ఉంది. బల్దియా ఐటీ విభాగం అదుపు తప్పకుండా ఉండాలంటే ఉన్న ఉద్యోగులపై ఒక ప్రభుత్వ పర్యవేక్షణ అధికారి ఉండాలని కొందరు సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. కనీసం సూపరింటెండెంట్ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉన్నా.. ఇక్కడ జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో కమిషనర్ దృష్టి సారించాలని నగర పౌరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అడ్డదారిలో నియామకాలు

గ్రేటర్ నగర పాలక సంస్థలో గతంలో ముగ్గురు మాత్రమే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఐటీ విధులు నిర్వర్తించే వారు. కానీ 2020లో అప్పటి పాలక వర్గంలో ఓ నేత కొందరు వ్యక్తులను చేరదీసి కంప్యూటర్ శిక్షణ ఇప్పించాడు. 8 మంది నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు దండుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ పేరుతో మరికొంత డబ్బు తీసుకుని ఐటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా పెట్టించాడని తెలిసింది. ఇంకా శానిటేషన్ విభాగంలో పీహెచ్ (ఫిజికల్ హెల్త్) వర్కర్ల కొరత ఉందని 452 మందిని అడ్డదారిలో చేర్చుకున్నారు. వారిలో కొందరు శానిటేషన్ పనులు చేపట్టకుండా ఐటీతో పాటు ఈ-సేవా కేంద్రాల్లో ఆపరేటర్లుగా, బిల్ కలెక్టర్లుగా పని చేస్తూ పని తప్పించుకుంటున్నారు. దీంతో శానిటేషన్ సిబ్బందిపై అదనపు భారం పడుతోంది. అయితే ఈ-సేవల్లో పని చేసే సిబ్బందికి నెలకు వచ్చే జీతాలతో పాటు ట్యాక్సీలు చెల్లించడానికి వచ్చిన వినియోగదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజలు వెల్లడించారు.

ఇంజనీరింగ్ ప్రవేశాలను ప్రోత్సహించాలి

వరంగల్ ఎడ్యుకేషన్, మే 23: కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలను ప్రోత్సహించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేయూలోని కమిటీ హాల్‌లో కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహన్‌రాజుతో పాటు బోధన సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగానే కొత్తగూడెం కళాశాలను మొదటి ప్రాధాన్యత క్రమంలో మొదటి ఎంపికగా ఉండే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ ఇతరత్ర వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యను తగ్గకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎం. సదానందం, డీన్ అకడమిక్ ఆడిట్ ప్రొఫెసర్ హనుమంతు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ సంచాలకులు ప్రొఫెసర్ ఎస్. నర్సింహాచారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు మహ్మద్ హబీబుద్దీన్, డాక్టర్ కోల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

కేయూలో మెస్ మూసివేయొద్దని పీడీఎస్‌యూ విద్యార్థుల ఆందోళన

వరంగల్ ఎడ్యుకేషన్, మే 23: కాకతీయ యూనివర్సిటీలోని మెస్సులను మూసివేయాలని హాస్టల్స్ డైరెక్టర్ సర్క్యులర్ జారీ చేయడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆందోళనకు దిగింది. గురువారం కేయూలోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భగా సంఘం వర్సిటీ కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ... త్వరలో గ్రూప్స్, డీఎస్సీతో పాటు అనేక రకాలైన పోటీ పరీక్షలు జరుగున్న నేపథ్యంలో హాస్టళ్లను మూసివేస్తాననడం తగదన్నారు. మెస్‌ను మూసివేస్తామన్న సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరిపాలన భవనాన్ని ముట్టడించి రిజిస్ట్రార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చిన హాస్టల్స్ డైరెక్టర్ సమ్మయ్య హాస్టల్స్‌ని మూసివేయమని హామి ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, రాజు, శ్రవణ్, అర్జున్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కామర్స్‌లో సంజీవ్‌కు డాక్టరేట్



వరంగల్ ఎడ్యుకేషన్, మే 23: కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధకుడు ఎన్.సంజీవ్‌కు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మహ్మద్ ముస్తాఫా గురువారం డాక్టరేట్‌ను ప్రకటించారు. ప్రొఫెసర్ ఎస్. నర్సింహాచారి పర్యవేక్షణలో 'ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ ఇండియా - ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు తెలంగాణ స్టేట్ అనే పరిశోధన పత్రం సమర్పించినందుకు గాను నవీన్‌కు డాక్టరేట్‌ను ప్రకటించారు.

జయప్రకాశ్ క్రికెట్ ట్రోఫీ విజేత జనగామ



విజేత జనగామ జిల్లా జట్టుతో నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, మే 23: మూడురోజులుగా ఎల్‌బీ కాలేజీలో నిర్వహిస్తున్న జయప్రకాశ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటులో గురువారం జరిగిన జనగామ వర్సెస్ ములుగు జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోరులో 79 పరుగులతో జనగామ జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి సీనియర్ క్రికెట్ పోటీల్లో ఫైనల్‌లో జరిగిన జనగామ, ములుగు మధ్య జరిగిన ఫైనల్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జనగామ జట్టు నిర్ణీత 20 ఓటర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. జనగామ జట్టు ఓపెనర్ ప్రదీప్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కేవలం 42 బంతులు ఎదుర్కొని ఒక సిక్స్, 9 బౌండరీల సాయంతో 58 పరుగులు జట్టు విజయంలో కీలక భూమిక పోషించాడు. తదుపరి బరిలోకి దిగిన ములుగు జిల్లా జట్టు 20 ఓవర్లు ఎదుర్కొని 10 వికెట్ల నష్టానికి 126 పరుగులు మాత్రమే చేసి 79 పరుగుల తేడాతో ఓటమి పాలయింది.

కాగా, జనగామ జిల్లా జట్టు బౌలర్ అనురీత్ నాలుగు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక అయ్యాడు. మూడు రోజులు నాకౌట్ పద్ధతిలో జరగుతున్న క్రీడా పోటీలో క్రీడాకారులు నువ్వా నేనా అన్న తీరుగా పోటీతత్వాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇక్కడ జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 24 నుంచి 29 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న అంతర్ జిల్లాస్థాయి బాలుర టీ 20 సీనియర్స్ క్రికెట్ విభాగంలో పాల్గొననున్న క్రీడాకారులను ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతర అభివృద్ధికి కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప), మే 23: ఎరుకల నాంచారమ్మ జాతర అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని రామాంజాపూర్ గ్రామ శివారులో ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల నాంచారమ్మ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి సీతక్క హాజరై నాంచారమ్మ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి తరలివచ్చారు. నాంచారమ్మ వేషధారణతో వచ్చిన వారి నుంచి పలువురు సోది చెప్పించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆచార సంప్రదాయాలను, కట్టు, బొట్టును కాపాడుకోవాలన్నారు. పంట పొలాల మధ్య వెలసిన నాంచారమ్మ దేవత దేశంలోని ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని వేడుకున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జరిగే జాతరను వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాలగర్భంలో కలిసిన నాంచారమ్మ విగ్రహాలు, శిలాఫలకాలను వెలికితీసి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నాంచారమ్మ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలపై నాంచారమ్మ మంచిచూపు ఉంటుందని అన్నారు. ఈ వేడుకల్లో టీపీసీసీ సభ్యుడు మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత-సమ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి భిక్షపతి, పల్లకొండ బాస్కర్, పాలకుర్తి సురేష్, కోనేటి రాజు, మానుపాటి రమేష్, కేతిరి సుభాష్, అంగిడి ప్రశాంత్, లోకిని సమ్మయ్య, చందర్, రవీందర్, దేవరాజ్, సమ్మయ్య, రమేష్, పూర్ణచందర్, కోనేటి సమ్మయ్య, కేంసారం రాజు, కేతిరి సారయ్య, వనం రమేష్, అశోక్, శ్రీరాం ఆనంద్, నాగులు, పాతపల్లి నరసింహ, పాలకుర్తి సమ్మయ్య పాల్గొన్నారు.



నాంచారమమ్మ జారతలో ఎరుకుల కులస్థులతో మంత్రి సీతక్క

ధాన్యం తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు

● ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

వెంకటాపూర్(రామప్ప), మే 23: ధాన్యం తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి వెంకటాపూర్‌లోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె గురువారం సందర్శించారు. ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు నిర్వాహకుల వద్ద ఉన్న రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంవేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైస్‌మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ ద్వారా రైతులకు డబ్బులు చెల్లించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అపోహలను నమ్మకూడదన్నారు. జిల్లాలోని రైతులు పండించిన వందశాతం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్థానిక అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, తహసీల్దార్ సదానందం, ఏపీఎం రవి, సీసీ ఐలయ్య, పీఏసీఎస్ సీఈవో శంకరయ్య, తదితరులు ఉన్నారు.

వడ్లు ఎందుకు కొంటలేరు?

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఆందోళన

కాటారం, మే 23: ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని, అకాల వర్షాలతో వడ్లు తడిసి నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తెచ్చి 20 రోజులు గడుస్తున్నా సక్రమంగా కాంటాలు చేయక, సరిపడా లారీలు రాక, పాత గన్నీ సంచులతో అష్టకష్టాలు పడుతున్నామన్నారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని నిరసన తెలిపారు. మండలంలోని దేవరాంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం పలువురు రైతులు ఆందోళనకు దిగారు. వర్షంతో కొనుగోలు కేంద్రంలో వడ్లు, ధాన్యం బస్తాలు తడిసాయన్నారు. ఇంకా 60కి పైగా లారీ వడ్లు ఉన్న కాంటాలు సరిగా చేయక, లారీలు సరిపడా రాక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంటాలు, లారీలను పెంచి కొనుగోళ్లను వేగవంతం చేస్తే వారం రోజుల్లో తూకం పూర్తయి వడ్ల బస్తాలు మిల్లులకు తరలి సేకరణ ప్రక్రియ ముగిసే పరిస్థితి ఉన్నా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బస్తాలు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాపు, తిరుపతి, సమ్మయ్య, రాజయ్య, రవి, తిరుపతి, సురేష్, రాజమల్లు, శ్రీనివాస్, రాజబాపు, మహేష్ శివశంకర్, మల్లయ్య, శంకర్, ప్రభాకర్‌తదితరులు ఉన్నారు.

పెద్దాపూర్ రైతుల ఆందోళన

కృష్ణకాలనీ (భూపాలపల్లి) : వర్షాలతో ధాన్యం తడిసిపోతోందని, కేంద్రానికి తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇంకెప్పుడు వడ్లను కొనుగోలు చేస్తారంటూ భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు. తడిసిన వడ్ల వద్ద కన్నీటి పర్యంతమవుతూ తమగోడును గురువారం విలేకరుల ఎదుట వెల్లగక్కారు. గ్రామానికి చెందిన రైతులు ఎడ్ల చంద్రయ్య, గాండ్ల స్వప్న, అలుగం రాధ, చల్ల రమ, ఆవుల శ్రీనివాస్, ఆకుదారి పూర్ణచందర్, నాగపురి స్వామి, అలుగం రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఓఈడీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా నెల రోజుల కిందట ధాన్యాన్ని తీసుకొచ్చామన్నారు. అప్పటి నుంచి కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మాయిశ్చర్ పేరుతో బస్తాకు 3 కిలోలు కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పక్క గ్రామంలో ఐకేపీ కేంద్రంలో మాయిశ్చర్ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామని చెప్పడంతో బుధవారం ఆ విషయాన్ని ఇక్కడి కేంద్రం నిర్వాహకులకు చెప్పి బస్తాలు సిద్ధం చేసుకున్నామన్నారు. దీంతో ఓసీడీఎంఎస్ కేంద్రం నిర్వాహకులు లారీలో లోడు చేయకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గురువారం తెల్లవారుజామున పడిన వర్షం కారణంగా మళ్లీ వడ్లు తడిసి ముద్ద అయ్యాయని, ఇప్పుడెవరు కొనుగోలు చేస్తారని కన్నీటి పర్యంతమయ్యారు.




దేవరంపల్లి కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

భూపాలపల్లిటౌన్, మే 23: ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు ఇంటర్మీడియేట్ కోఆర్డినేటర్ దేవరాజన్ తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఫస్టియర్‌లో జనరల్ 864, ఒకేషనల్ 71 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. సెకెండియర్‌లో 426 మంది జనరల్, 51 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, ఇందుకు మహదేవపూర్, భూపాలపల్లి, చిట్యాల, కాటారంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

● ములుగు కలెక్టరేట్: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి సంవత్సరం విద్యార్థులు 782మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 255మంది పరీక్షలు రాయనున్నారని అన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సాయంత్రం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీకెమెరా, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.



డ్రైవర్లు కావలెను

★ భవాని ఖ్వారి గొర్రెకుంటలో పని చేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Phone Call Timings : 10am to 6pm. Cont : 8498058893

AJW-5883

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ మహబూబాబాద్, వరంగల్ హంటర్ రోడ్, గోపాలపూర్ నందు గల ShowRooms నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. జీతం : 10,000/- to 15,000/- + ESI, EPF. Cont : 8978459111, 6309922608

AJW-0381

కావలెను

★ ప్రముఖ రెడీమేడ్ బట్టల షోరూంలో పనిచేయుటకు సేల్స్‌మెన్ మరియు హెల్పర్లు (Male) కావలెను. సంప్రః 9848287933

AJW-17013

WANTED LADY TEACHERS

★ Wanted Lady Teachers (E/M), Pre-Primary all Subjects, 1st to 5th English, Hindi, Telugu, 6th to 10th Maths & Social. Cont : Indian Kids High School, S.V.N. Road, WGL. 9963006221

AJW-14211

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్రః 8374272215.

AJV 192817

WANTED

★ హన్మకొండ లష్కర్ బజార్ పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న HP పెట్రోల్ పంప్ నందు పెట్రోల్, డీజిల్ క్యాషియర్ & ఫిల్లర్స్‌గా ఫిల్లింగ్ పని చేయుటకు యువతి యువకులు కావలెను. (8 గం॥, 12 గం॥, 24 గం॥). సంప్రః 9505919293

AJW-188107

WANTED

★ TR Real Estate & Property Show Room లో పనిచేయుటకు Office Incharge, Supervisors, Computer Operator (Female) & House Keeping, Agents కావలెను. KUC Road, Thupakula Plaza. Cont : 9666864866

AJW-188108

WANTED

★ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, సిస్టర్స్ మరియు ఆయాలు కావలెను. Time : 8 pm - 9 am, కాకాజి కాలనీ, హన్మకొండ. సెల్ : 9989510003

AJW 188109

ప్రిన్స్ రియల్ ఎస్టేట్

★ వరంగల్ గొర్రెకుంటలో కీర్తినగర్ ప్రక్కన ఆర్టీసీ కాలనీలో గల 130 గజాలలో రేకుల ఇల్లు అమ్మబడును. ధర కేవలం 16 లక్షలు మాత్రమే. కీర్తినగర్ కాలనీలో ఇల్లు అమ్మబడును. మా వద్ద ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. సంప్రః 9989388603

AJW 5886

FLAT FOR SALE

★ వరంగల్ – శివనగర్ రాముల వారి గుడి వెనకాల, ఆరెల్లి అపార్ట్‌మెంట్‌లో 2వ ఫ్లోర్ 2 BHK, 1250 Sft., ఫ్లాట్ నెం. 202 అమ్మకానికి కలదు. సంప్రః 9393223360

AJW-0390

PLOT FOR SALE

★ ముచ్చర్ల రింగ్ రోడ్ గణేష్ నగర్ కాలనీ దగ్గర్లో KUDA లేఅవుట్ ప్లాట్ 60x36 వెస్ట్ సౌత్ ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును. సంప్రః 9849002027

AJW 159782

WANTED TEACHERS

★ Preprimary : Female Teachers, Primary : Hindi, Maths, High School : Telugu, Hindi, Physical Science, Social, Female Warden, PET (Unmarried). New Vision High School, Laknepally, NSPT. 9550533624, 9849464761

AJW-159695

WANTED TEACHERS

★ V-Principal-2, 3rd to 10th all Subjects Teachers, Incharges-2, Receptionist-4, Accountants-2, P.E.T.-6, Wardesn (M/F)-10. # ISHS, Ambala Road, near Kits. Cell : 9177039449

AJW 159781

గూగుల్ పే లో టీమ్ లీడర్స్

★ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గూగుల్ పే కంపెనీ కోసం టీమ్ లీడర్స్ కావలెను. అర్హత : డిగ్రీ మరియు సేల్స్‌లో 2 సం॥రాల అనుభవం తప్పనిసరి. జీతం : 7 లక్షల వరకు (అర్హతను బట్టి). సంప్రః 7680099949

AJW-5885

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిఓటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

హేమాచల క్షేత్రంలో తిరుకల్యాణం

మంగపేట, మే 23: మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి. ఐదో రోజు గురువారం ప్రత్యేక కారక్రమా లను నిర్వహించారు. మధ్యాహ్నం తిరుకల్యాణ మహోత్సవం జరిగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధానార్చకుడు అమరవాది మురళీకృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి స్వామివారికి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను పంపించారు. ఆలయం నుంచి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.వాసు సైతం పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు కూడా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను పంపించారు కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని పలు జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. భక్తులు ఉదయాన్నే దేవాలయానికి చేరుకొని చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో గల ఉపదేవాలయాల్లో దైవమూర్తులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువై ఉన్న ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను, స్వయంభు పుట్టుస్వామిగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. వ్యాఖ్యాతగా స్థలసాయి వ్యవరించి ఆలయ క్షేత్రం, స్థల పూరారణం, ఇత్యాది కార్యక్రమాలను భక్తులకు వివరించారు. హవనం, బలహారణ, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను అర్చక, పురోహితులు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో రావడంతో ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ఏటూరునాగారం సీఐ మండల రాజు, మంగపేట ఎస్సై గోదారి రవికుమార్‌తో పాటు కన్నాయిగూడెం, ఏటూరునాగారం, వాజేడు, పేరూరు, తాడ్వాయి ఎస్సైలు, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది బందోబస్తును చేపట్టారు. ఈ క్రమంలో మండలంలోని నర్సింహసాగర్, గాంధీనగర్ గ్రామస్థులు 5 వేల మందికి దైతమాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

హేమాచలుడి తిరుకల్యాణ మహోత్సవంలో పలువురు వీఐపీలు పాల్గొన్నారు. మంత్రి ధనసరి సీతక్క, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, అదనపు కలెక్టర్ శ్రీజ, పోలీస్ ఉన్నతాధికారులు తదిర ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.



కల్యాణం సందర్భంగా మంగళసూత్రాలను భక్తులకు చూపుతున్న అర్చకులు

పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

మల్హర్, మే 23 : ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మండలంలోని కొండంపేట, కొయ్యూర్, పీవీనగర్, తాడిచర్లలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను ఆయన గురువారం పరిశీలించారు. పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం కొండంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు అధైర్యం పడొద్దని, అకాల వర్షంతో తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పీవీనగర్ సమీపంలోని బొగ్గులవాగు స్ట్రీమ్ 3 కింద గుర్తించిన ఇసుక రీచ్‌ను సందర్శించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ అవినాష్, ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



తాడిచర్లలో పాఠశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్

భూపాలపల్లి కలెక్టరేట్ : నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ భవేష్ మిశ్రా ఫర్టిలైజర్స్ షాపు యజమానులను హెచ్చరించారు. కలెక్టరేట్‌లో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఫర్టిలైజర్స్ డీలర్స్, షాపు ఓనర్స్‌తో సమావేశమయ్యారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగుల మందులను విక్రయిస్తే సహించేది లేదన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్, వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఏవో విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో గోదావరి హారతి

మహదేవపూర్, మే 23: మండలంలోని కాళేశ్వరంలో గురువారం సాయంత్రం అర్చకులు గోదావరి మాతకు హారతిని నిర్వహించారు. ఆలయం నుంచి బాజా భజంత్రీల నడుమ అర్చకులు, భక్తులు తరలి వెళ్లి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం హారతి కారక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.


విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, మే 23: విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చదువుతో పాటు ఆటల్లో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించేలా విద్యా ర్థులు క్రమశిక్షణతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, భూపాలపల్లి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురిమిళ్ల శ్రీనివాస్, భట్టు కర్ణాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

విద్యుత్ అంతరాయం కలిగిస్తే సంబంధిత శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని భూపాలపల్లి, జంగేడు సబ్‌స్టేషన్లను ఆయన గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చే శారు. ఆయా సబ్‌స్టేషన్లలోని రికార్డులను పరిశీలిం చారు. భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీలో ఫీడర్ పరిధిలో నాలుగు కాలనీలకు సుమారు నాలుగు గంటల విద్యుత్ సరఫరా ఎందుకు నిలిపివేశారని ఎస్ఈ, ఏఈలను నిలదీశారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డికి, విద్యుత్ శాఖ మంత్రికి, ట్రాన్స్‌కో సీఎండీకి ఫిర్యాదు చేస్తానని అన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం సంబంధిత శాఖ అధికారులు చేస్తున్నారని అన్నారు. గురువారం చెట్లు నరకడం కోసం కరెంటు తీసి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఈదురుగాలులు, వర్షాలు వస్తే, ఇబ్బందికర పరిస్థితుల్లో తప్ప విద్యుత్‌కు అంతరాయం కలగకూడదని అన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

‘చిన్న కాళేశ్వరం’ వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం

మహదేవపూర్, మే 23: జిల్లాలోని ఐదు మండలాల ప్రజలకు సాగునీటిని అందించేందుకు నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలోని బీరసాగర్ సమీపంలో స్టేజ్ -1 లిఫ్టు పంపింగ్ స్టేషన్ వద్ద అధికారులు కాఫర్ డ్యాంను నిర్మిస్తున్నారు. రెండేళ్లుగా గోదావరి నదికి జూలై, ఆగస్టు నెలల్లో భారీగా వరదలు రావడంతో చిన్నకాళేశ్వరం పంప్‌హౌస్ మునగిపోయి నష్టం వాటిల్లింది. ప్రస్తుత ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పంప్‌హౌస్‌లోకి నీరు రాకుండా అధికారులు కాఫర్‌డ్యాంను నిర్మిస్తున్నారు. 15 క్రితం ఈ ప్రాజెక్టు మంజూరయ్యాయి. పనులు కొంత మేర పూర్తయిన తర్వాత తెలంగాణ ఏర్పడటంతో అప్పటి ప్రభుత్వం చిన్నకాళేశ్వరం పనులపై ఆసక్తి చూపకపోవడంతో పదేళ్ల పాటు ప్రాజెక్టు పనులు అంతంత మాత్రంగా కొనసాగాయి. ప్రస్తుత ప్రభుత్వం చిన్న కాళేశ్వరం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించింది.

ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో డైరెక్టర్ల తనిఖీలు

కాకతీయఖని, మే 23: సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2,3లను సింగరేణి డైరెక్టర్ (పా అండ్ ఓపీ) ఎన్.వి.కె. శ్రీనివాస్, డైరెక్టర్(పా అండ్ ఓపీ) వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓసీ-3లో కాలం చెల్లిన డంపర్లు వినియోగిస్తున్నారని ఈనెల 20న ‘ఆంధ్రజ్యోతి’లో ప్రచురితమైన కథనంపై స్పందించిన డైరెక్టర్లు ఓసీ-3లోని డంపర్లను పరిశీలించినట్టు తెలిసింది. వాటి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. కాలం చెల్లిన యంత్రాలను వినియోగిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ఓసీ-3 అధికారులపై డైరెక్టర్లు ఫైర్ అయినట్లు తెలిసింది. వెంటనే పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. అనంతరం ఓసీ-2, ఓసీ-3 వ్యూ పాయింట్ల వద్దకు గనుల ప్లాన్‌లను పరిశీలించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఏరియా సింగరేణి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం హబీబ్‌హుస్సేన్, అధికారులు కవీంద్ర, వెంకట్రామిరెడ్డి, బిక్షమయ్య, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఓపీ-3ను పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్లు

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృత్యువాత

వెంకటాపూర్(రామప్ప), మే 23: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు హట్కర్ రూప్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఎద్దు మేతకోసం వెళ్లి సాయంత్రం వరకు రాకపోవడంతో గ్రామ శివారులో వెతకగా పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరుకు తగిలి మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని, విద్యుత్‌శాఖ అధికారులు తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కాకతీయఖని, మే 23: ఖమ్మం, వరంగల్, నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. సింగరేణి జీఎం కార్యాలయం, ఏరియా ఆస్పత్రిలోని గ్రాడ్యుయేట్ ఉద్యోగులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నాయకులు రత్నం అవినాష్, సదానందం పాల్గొన్నారు.



టీబీజీకేఎస్ నేతలతో కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

వైభవంగా భోగాద్రి లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

వాజేడు, మే 23: మండలంలోని చీకుపల్లి బొగత జలపాతంపై భాగంలో స్వయంభుగా వెలసిన శ్రీ భోగాద్రి లక్ష్మీనారసింహ స్వామి కల్యాణం గురువారం వైభంగా జరిగింది. పూజారుల మంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు. స్వామి వారికి కుంకుమార్చన పూజ తదితర పూజలు జరిపారు. అనంతరం శ్రీ భోగాద్రి లక్ష్మీనరసింహ స్వామి చెంచు లక్ష్మి, ఆదిలక్ష్మి కల్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు.



కల్యాణం జరిపిస్తున్న పూజారులు

బీజేపీని గెలిపించాలి : ఆదిలాబాద్ ఎమ్మెల్యే

భూపాలపల్లి కలెక్టరేట్, మే 23: ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన పాపాలను కాంగ్రెస్ కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. డీఎస్సీ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీనే మళ్లీ రీపిట్ చేసిందని దుయ్యపట్టారు. ఈ ఉప ఎన్నికలో నిజాయితీ గల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేతలు చందుపట్ల సునీల్‌రెడ్డి, చల్లా నారాయణరెడ్డి ఎడ్ల అశోక్‌రెడ్డి, పాపాయ్య, యుగేందర్, రాజమౌళి, రాంచంద్రరావు, దొంగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

ములుగు కలెక్టరేట్, మే 23: ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్‌జీ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో కలిసి సెక్టోరల్ అధికారులకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నిర్వహణపై కలెక్టరేట్ సమావేశపుహాల్‌లో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కు ఒకరోజు ముందే క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను చూసుకోవాలని, ములుగు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాక్స్‌మొత్తం ఖాళీగా ఉండాలని, ఆసమయంలో వీడియోగ్రఫీ చేసి తదుపరి పోలింగ్‌బాక్స్‌ను క్లోజ్ చేసి సీల్ వేయాలని, తర్వాత పోలింగ్‌ను ప్రారంభించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని, టెండర్, చాలెంజ్ ఓట్లు వేస్తే పీవో ప్రత్యేక ఎన్వలప్‌లో భద్రపరచాలని, సమావేశంలో నోడల్ అధికారి బి.రాంపతి, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, స్థానిక తహసీల్దార్ విజయభాస్కర్, ఎన్నికల డీటీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.